దండాలయ్యా..ఉండ్రాలయ్యా..

ఎర్రగడ్డలో ఎమ్మెల్యే పూజలు

బోరబండ గణేశ్ మండపంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 12: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎర్రగడ్డ, బోరబండ, వెంగళరావునగర్ డివిజన్లలోని మండపాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లో మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. బోరబండలో బస్ టర్మినల్ చౌరస్తాలోని మండపంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణ మోహన్, ఎన్.విజయకుమార్, లడ్డు, బొట్టుశివ, అనిల్, రమేశ్‌యాదవ్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్‌లో ..

జవహర్ నగర్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దేబీప్య

ఆనంద్‌నగర్ కాలనీ సూర్యఎన్‌క్లేవ్‌లో..



అత్తాపూర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 12: భక్తిగీతాలు, భజనలతో వినాయక మండపాలు మారుమోగిపోతున్నాయి. మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్ డివిజన్ పరిధిలలోని పలు కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్‌లలో కొలువుదీరిన గణనాథులకు భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

అత్తాపూర్‌లో...

అత్తాపూర్‌లోని మణికంఠ భక్త సమాజం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పూజల్లో నిర్వాహకులు మిద్దెల సురేందర్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో...

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో కొలువుదీరిన గణనాథుడికి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పూజలు నిర్వహించారు. మైలార్‌దేవ్‌ప ల్లి, దుర్గానగర్, కాటేదాన్, లక్ష్మిగూడ, వాంబే కాలనీ తదితర ప్రాంతాల్లో స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సత్కరించారు. ఈ పూజల్లో గణేశ్ మండప నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్ : నారాయణగూడలోని జాహ్నవి మహిళా డిగ్రీ, పీజీ కాలేజీలో ఏర్పాటు చేసిన గణపయ్యకు గురువారం పూజలు చేసి నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో జాహ్నవి విద్యా సంస్థల చైర్మన్ ఎ.పరమేశ్వర్, వైస్ చైర్మన్ ఎ.లక్ష్మితో పాటు ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

వెంగళరావునగర్ : దండాలయ్యా..ఉండ్రాలయ్యా అంటూ భక్తులు గణానాథునకు పూజలు చేస్తున్నారు. గురువారం మధురానగర్ డి.ఆర్.ఆర్ ఎయిమ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపములో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజలు నిర్వహించారు. డి.ఆర్.ఆర్. ఎయిమ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ రూరల్ : వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డుకు వేలంపాట నిర్వహించగా తొగరి మహేందర్‌రూ. 31వేలకు దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఖైరతాబాద్ : ఖైరతాబాద్ మహాగణపతిని భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు దర్శించుకొని పూజలు నిర్వహించారు.

ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు

నారాయణగూడ జాహ్నవి కాలేజీలోని గణపయ్యను నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

మధురానగర్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపములో పూజలు నిర్వహించిన పి.వి. రవిశేఖర్‌రెడ్డి

కాటేదాన్‌లో ప్రతిష్ఠించిన గణనాథుడి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి హేయమైన చర్య

● ఉమ్మడి రంగారెడ్డి జిలా డీసీసీబీ డైరక్టర్ బూర్కుంట సతీశ్

సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీసీసీబీ డైరెక్టర్ బూర్కుంట సతీశ్

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 12 : ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిచేసిన అరికెపూడి గాంధీ అతడి అనుచరుల తీరు హేయమమై న చర్య అని, తీవ్రంగా ఖండిస్తున్నామని ఉ మ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బూ ర్కుంట సతీశ్ అన్నారు. గురువారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయ న మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిచేసిన అరికెపూడి గాంధీ అతడి అనచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. కోర్టు తీర్పుతో అసహనానికి గురైన గాంధీకి దమ్ముధైర్యం ఉంటే కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి చూపించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన గాంధీ రాజీనామా చేయకుండా కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఆయన కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా వస్తుండడంతో పదవి పోతుందనే ఆవేశంతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేశారని విమర్శించారు. పార్టీ మారితే పదవికి రాజీనామా చేయాలని అనేక సార్లు సమావేశలలో చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి పదివికి రాజీనామా చేయకుండానే చేర్చుకోవడంతో కోర్టు తీర్పు వారికి వ్యతిరేకంగా వచ్చిందన్నారు. దీంతో ఏం చేయాలో తోచక బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం చూస్తుంటే రాష్ట్రంలో రౌడీరాజ్యం కొనసాగుతోందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేలకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు దిద్యాల శ్రీనివాస్, మంచర్ల మోహన్‌రావు, శంకర్‌రెడ్డి, రాచమల్ల రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రౌడీయిజానికి నిదర్శనం : కోళ్ల నాగరాజు

రావుల కోళ్ల నాగరాజు, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు

బండ్లగూడ, సెప్టెంబర్ 12 : పాడి కౌశిక్‌రెడ్డిపై జరిగిన దాడి కాంగ్రెస్ నాయకుల రౌడీయిజానికి నిదర్శమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు అన్నారు. గురువారం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అరికెపూడి గాంధీ అనుచరులతో కలిసి ఇంటిపై రాళ్ల దాడి చేయడం హేయమైన చర్యఅని అన్నారు. కౌశిక్‌రెడ్డికి తామంతా అండగా ఉంటామని అన్నారు. ఇచ్చిన హమీలు అమలు చేయలేక చేతకాని కాంగ్రెస్ ప్రజాప్రతినిధు లు, నాయకులు దాడులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వం వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలి

హిమాయత్‌నగర్,సెప్టెంబర్12: రాష్ట్రంలోని పలు జిల్లాలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా పరిగణించి రూ.2,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ.టీ.నరసింహ, వి.ఎస్.బోస్, నగర కార్యదర్శి ఎస్.ఛాయదేవి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను ఆదు కోవాలని డిమాండ్ చేస్తూ గురువారం హిమాయత్‌నగర్ వైజంక్షన్‌లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులతో సహా అన్ని వర్గాల వారు తీవ్రంగా నష్ట పోయారని ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కేంద్రం అన్ని విధాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, నాయకులు బి.వెంకటేశం, చందు నాయక్, పల్లె నరసింహ, లక్ష్మీనారాయణ,అశోక్, కల్యాణ్, అనిల్, భిక్షపతి యాదవ్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

లబ్ధిదారుడికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 12: ఎర్రగడ్డ డివిజన్‌కు చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పంపిణీ చేశారు. హేమవతినగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం ధ్యేయంగా బీఆర్ఎస్ సర్కారు పథకాలను అమలుపర్చిందని పేర్కొన్నారు. అత్యధికంగా పేదలు ఉంటున్న ఎర్రగడ్డ డివిజన్‌కు అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డి.సంజీవ, యాదగిరి, నర్సింగరావు, బాలు, రాము, జంగయ్య, గణేశ్, టింకు తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్ అవగాహన సదస్సు

సివిల్ అవగాహనసదస్సులో మాట్లాడుతున్న డా.వివేకానంద

సిటీబ్యూరో, సెప్టెంబర్ 12 (నమస్తే తెలంగాణ): నమస్తే తెలంగాణ, తెలంగాణటుడే, రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం గండిపేటలోని సీబీఐటీ కాలేజీలో 'సివిల్‌సర్వీసెస్-గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్ కెరీర్ ఫర్ ఎ ప్రెష్ గ్రాడ్యుయేట్' పేరుతో సివిల్స్‌పై అవగాహన ప్రారంభోత్సవ సదస్సు జరిగింది. సెమినార్‌లో ప్రధానవక్తగా పాల్గొన్న 2014 సివిల్స్ అచీవర్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.జి.వివేకానంద మాట్లాడుతూ.. సివిల్‌సర్వీసెస్ ప్రిపరేషన్ అనేది ఐఏఎస్ లేదా ఐపీఎస్ ఆఫీసర్‌గా మారడానికి సామాజిక శ్రేయస్సును పెంపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. జీవితంలోని వివిధ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు పరిష్కారమార్గాలను ఆలోచించాలని అభ్యర్థులకు చెప్పారు. సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, పొలిటికల్ అంశాలలో పలు సమస్యలకు పరిష్కారాలు చూపడంలో యూపీఎస్సీ ప్రయాణం ఎలా ఉపయోగపడుతుందో చెప్పారు. ప్రధానంగా ఐఏఎస్ సేతు ప్రోగ్రామ్ ప్రత్యేకతను వివేకానంద వివరిస్తూ ఈ కార్యక్రమం ఎన్‌సీఈఆర్టీ బుక్స్‌తో రూపొందించిందని అన్నారు. రిఫ్లెక్షన్స్ ఐఏఎస్‌అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ రమణముప్పాల మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం 90 మంది సీరియస్‌గా ప్రిపేరయ్యే అభ్యర్థులను ఎంపిక చేసుకుంటున్నామని, 2030కల్లా 100 మంది ఐఏఎస్, 100మంది ఐపీఎస్ ఆఫీసర్లను అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొ. నర్సింహులు విద్యార్థులకు స్వాగతం పలుకుతూ అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచిచారు. ఈకార్యక్రమంలో సీడీసీ అడ్వైజర్ డా.ఎన్ ఎల్ఎన్‌రెడ్డి, డా.జిఎన్ఆర్ ప్రసాద్, అభ్యర్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి : ధర్మారెడ్డి

ధర్మారెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు

బండ్లగూడ,సెప్టెంబర్ 12 : తెలంగాణలో రౌడీల పాల నకొనసాగుతుందని ఎమ్మెల్యే కే రాష్ట్ర రాజదానిలో రక్ష ణ లేకపోతే సామాన్య ప్రజల సంగతి ఏమిటని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ధ్వజమెత్తారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై డాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ.. గత కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఎప్పుడు కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేని అదన్నారు. కౌశిక్‌రెడ్డిపై జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డికి తామంతా మద్దతుగా ఉంటామని తెలిపారు.

గౌడలకు వైన్ షాపులలో 25 శాతం వాటా ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్‌గౌడ్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 12 : కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా గౌడలకు వైన్ షాపు ల్లో 25 శాతం ఇవ్వాలని తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. నెక్లెస్‌రోడ్‌లోని నీరా కేఫ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కులగణనతో పాటు బీసీ రిజర్వేషన్లు పెంపునకు సానుకూలంగా ఉందని, బీసీ సామాజికవర్గాలన్ని ఏకతాటిపై తీసుకువస్తామన్నారు. ప్రభుత్వం గౌడలకు ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 150 సేఫ్టీ మోకులను అందించడాన్ని స్వాగతిస్తున్నామని, వాటి సంఖ్య మరింత పెంచాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో గౌడల ఆత్మగౌరవ భవనం కోసం ఐదెకరాలు, ఐదుకోట్లు కేటాయించిందని, అది పూర్తయ్యేందుకు ప్రభుత్వం తన వంతు సహకరించాలన్నారు. తెలంగాణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి గుండ్ల ప్రశాంత్ గౌడ్, ఉ పాధ్యక్షుడు ధనుంజయ్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటనారాయణ గౌడ్, గట్టు రమేశ్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దేవేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. ర వీందర్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురా లు జి. అనురాధాగౌడ్ పాల్గొన్నారు.

శంషాబాద్ నూతన పీఆర్టీయూ కమిటీ ఎన్నిక

నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 12 : శంషాబాద్ నూతన పీఆర్టీయూ కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్ తెలిపారు. గురువారం శంషాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో శంషాబాద్ మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వీరమల్లేశ్, అధ్యక్షుడిగా బాల్‌రెడ్డి, అసోషియేషన్ అధ్యక్షుడిగా రాములు రోథోడ్, రాములు యాదవ్, ఉపాధ్యాక్షులుగా కే గణేశ్, మహిళా ఉపాధ్యాక్షురాలిగా జగతి, కార్యదర్శులుగా కిశోర్, వందనలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

15 నుంచి నాస్తిక అధ్యయన తరగతులు

హిమాయత్‌నగర్, సెప్టెంబర్12: సమాజంలోని మూఢ విశ్వాసాల నిర్మూలన కోసం ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ నెల 15న హిమాయత్‌నగర్‌లోని ఎస్ ఎన్‌రెడ్డి భవన్‌లో నాస్తిక అధ్యయన తరగతులు నిర్వహిస్తున్నట్లు నాస్తిక సమాజం నగర శాఖ కన్వీనర్ ఇ.ఉమామహేశ్, కో-కన్వీనర్ రవికుమార్ తెలిపారు.గురువారం హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఆ తరగతులకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. మాజీ న్యాయమూర్తి కె.సుదర్శన్, ప్రతినిధులు కె.విజయరాములు, చింతకింది జనార్దన్,అంబటి నాగయ్య పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌కు పార్కు స్థలం కేటాయించాలి

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న అధికారులు ఏడీ వెంకటేశ్‌గౌడ్, ఏఈ సత్యనారయణ

బండ్లగూడ,సెప్టెంబర్ 12 : నూతన సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం వెంకటేశ్వర కాలనీలోని పార్కు స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలి విద్యుత్ అధికారులు ఏడీ వెంకటేశ్‌గౌడ్, ఏఈ సత్యనారయణ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులకు మె రుగైన విద్యుత్‌ను అందించేందుకు మరో సబ్‌స్టేషన్ అవసరమని తెలిపారు. ఇందు కోసం విద్యుత్ సంస్థ కూడా అందుకు సంబంధించిన బిల్లును పాస్ చేసినట్లు వారు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ అధికారులతో చర్చించి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వినతిపత్రం ఇచ్చిన రోజే సైన్‌బోర్డు ఏర్పాటుపై హర్షం

బండ్లగూడ, సెప్టెంబర్ 12 : ప్రభుత్వ స్థలం కాపాడాలని వినతిపత్రం ఇచ్చిన రోజునే వెంటనే స్పందించిన అధికారులు ఆ స్థలం కబ్జా కోరుల నుంచి కాపాడి సైన్‌బోర్డు ఏర్పాటు చేయడం పట్ల స్థానిక యువకులు హర్షం వ్యక్తం చేశారు. ఎర్రబోడ సర్వే నంబర్ 7లో 4వందల గజల ప్రభుత్వ స్థలం ఉందని ఆ స్థలాన్ని కాపాడలని స్థానికులు శ్రీకాంత్, భరత్‌రెడ్డి, రఘు, మనోజ్ తదితరులు రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. దీంతో ఆయన రాజేంద్రనగర్ ఆర్ఐ వనితను సైన్‌బోర్డు ఏర్పాటు చే యాలని ఆదేశించారు. దీంతో ఆమె ఆ స్థలంలో వెంటనే సైన్‌డోర్డు ఏర్పాటు చేశారు. దీంతో యువకులు హర్షం వ్యక్తం చేస్తూ రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

స్ట్రామ్ వాటర్ డ్రైన్‌లో మురుగు సమస్య

స్ట్రామ్ వాటర్ డ్రైన్‌లో మురుగునీటి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 12 : యూసుఫ్‌గూడ డివిజన్‌లో స్ట్రామ్ వాటర్ డ్రైన్‌లలో సిల్ట్ పేరుకుపోయి మురుగు సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ అన్నారు. గురువారం శ్రీకృష్ణానగర్ బి-బ్లాక్‌లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించి మ్యాన్‌హోల్స్‌లో పేరుకుపోయిన మట్టి, వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. ఈ సమస్య పునరావృతమైతే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆదేశాల మేరకు స్థానికులతో కలిసి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సమస్యను వివరించనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో వర్షం నీరు నిలువకుండా చర్యలు

జూబ్లీహిల్స్,సెప్టెంబర్12 : యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో వర్షం నీరు నిలువకుండా చర్యలు తీసుకోనున్నట్లు రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్ ఈఈ విభిన్ కుమార్ వెల్లడించారు. గురువారం పాఠశాలను సందర్శించి వరదనీరు నిలువకుండా తీసుకోవాల్సిన చర్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కాంపౌండ్ వాల్‌పై ప్రమాదకరంగా ఉన్న చెట్టును తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులను కోరారు.

బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన వర్సిటీ ఉద్యోగుల సంఘం

తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గోపిశెట్టి నిరంజన్, సభ్యులు బాలలక్ష్మి, తిరుమలగిరి సురేందర్‌లను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి. మహేశ్వర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి డి. కిశోర్ బాబు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – ఖైరతాబాద్

మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 12: వరుసగా కురుస్తున్న వానల కారణంగా ఎర్రగడ్డ డివిజన్‌లోని డ్రైనేజీ పైప్ లైన్ మ్యాన్‌హోళ్లు పొంగుతున్నాయి. డివిజన్‌కు చెందిన ఎంఐఎం నాయకుడు మహ్మద్‌అజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులు గురువారం సిబ్బందిని ఎర్రగడ్డకు పంపించారు. సుల్తాన్‌నగర్‌తో పాటు పరిసర బస్తీల్లో పొం గుతున్న డ్రైనేజీ మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు నిర్వహించారు. అజర్‌తో పాటు డివిజన్‌కు చెందిన నాయకులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

ఖైరతాబాద్, సెప్టెంబర్ 12 : రాష్ట్రంలోని రేషన్ డీలర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేశ్‌బాబు కోరారు. ఈ మేరకు గురువారం సివిల్ సప్లయిస్ కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. రమేశ్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రేషన్ డీలర్లకు రూ.5వేల గౌరవ వేతనం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. తక్షణమే అమలు చేయాలని కోరారు. అలాగే 2025 జనవరి నుంచి రేషన్ డీలర్లకు సన్నబియ్యం సరఫరా చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని, అందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్. హనుమాండ్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. లక్ష్మీనారాయణ ఉన్నారు.

శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : సుష్మారెడ్డి



డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, కౌన్సిలర్ భారతమ్మ

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 12: శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి తెలిపారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని 24వ వార్డులోని న్యూ శంషాబాద్ కాలనీలో స్థానిక కౌన్సిలర్ కొన్నమొల్ల భారతమ్మతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనే జీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డులలో కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, తాగునీటి ఇబ్బందులు లేకుండా పరిష్కారించామని వివరించారు. బీఆర్ఎస్ లీగల్‌సెల్ అధ్యక్షుడు కొన్నమొల్ల శ్రీనివాస్, పరంధాములు, దర్శన్, బాలరాజు, రమేశ్ష్, అనంతయ్య, భానుచందర్, విష్ణువర్ధన్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

హిమాయత్‌నగర్,సెప్టెంబర్12: రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్,ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యద